విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి కారకులపై చర్యలు తీసుకోవాలి

మాట్లాడుతున్న బీఆర్ఎస్ కన్వీనర్ రాముడు

దుమ్ముగూడెం, నవంబర్ 12: మండల కేంద్రమైన లక్ష్మీనగరంలో ఏకలవ్య మోడల్ స్కూల్ హెచ్ఎం, వార్డెన్లు మానసికంగా వేధించడంతోనే ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి యత్నించిందని బీఆర్ఎస్ మండల కన్వీనర్ కణితి రాముడు, కో-కన్వీనర్ ఎండీ.జానీపాషా అన్నారు. సోమవారం లక్ష్మీనగరంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో వారు మాట్లాడారు. అధికారుల పర్యవేక్షణ లోపంతో ఇవన్నీ జరుగుతున్నాయని, వెంటనే కారకులను శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొత్తూరు సీతారామారావు, మాజీ కార్యదర్శి కణితి లక్ష్మణ్, జిలకర గంగరాజు, వాగే కృష్ణ, కొమరం చెంచయ్య, ధర్మరాజు, పొడకలపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం

భద్రాచలం, నవంబర్ 12: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో మంగళవారం సీతారాములకు అర్చకులు నిత్యకల్యాణం నిర్వహించారు. తెల్లవారుజామున స్వామివారికి సుప్రభాతసేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు నిర్వహించారు. గాలిగోపురానికి అభిముఖంగా ఉన్న ఆంజనేయస్వామివారికి ఉదయం పంచామృతాభిషేకం చేసి తమలపాకులు, సింధూరంతో పూజలు చేశారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

రైతులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలి

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

మణుగూరు టౌన్, నవంబర్ 12: ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మణుగూరు పగిడేరులో సహకార మార్కెటింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. కొత్వాల శ్రీనివాసరావు, సయ్యద్ కుర్షిత్ మియా, రాఘవరెడ్డి, శ్రీణివాసరావు, తాతారావు, వెంకటేశ్వర్లు, అరుంధతి పాల్గొన్నారు.

న్యాయం చేయాలని పీవోకు ఫిర్యాదు

పర్ణశాల, నవంబర్ 12: పర్ణశాలలోని నారచీరెల ప్రాంతం వద్ద ప్రభుత్వ భూమిని సర్వే చేయాలంటూ భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్‌కు పర్ణశాల గ్రామ గిరిజన మహిళ బానోత్ భవిత సోమవారం ఫిర్యాదు చేసింది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.. తాను తన భర్త రాజుతో కలిసి నారచీరెల ప్రాంతం వద్ద వాగు వెంబడి కొంత కాలంగా చిన్న హోటల్, శీతల పానీయాలు వ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్నామని, ఇటీవల పర్ణశాలకు చెందిన చింతా శ్రీధర్ ఆ భూమి తనదని గొడవపడి షాపులోని సామాన్లను బయట పడేశారు. గతంలో ఈ భూమిని ప్రభుత్వ అధికారులు సర్వే చేసి ప్రభుత్వ భూమిగా నిర్ధారించారు. ఫిర్యాదు అందుకున్న ఐటీడీఏ పీవో రాహుల్ దుమ్ముగూడెం రెవెన్యూ అధికారులతో పూర్తిస్థాయిలో సర్వే చేయిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

క్రీడాకారులను అభినందించిన సీఈ

క్రీడాకారులను అభినందిస్తున్న సీఈ

మణుగూరు టౌన్, నవంబర్ 12: మణుగూరు భద్రాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్ట్సు మూడు రోజులుగా టీజీ జెన్కో ఇంటర్ ప్రాజెక్ట్స్ కబడ్డీ, ఫుట్‌బాల్ టోర్నమెంట్‌ను కేటీపీఎస్ ఏడో దశ పాల్వంచ నిర్వహించగా జెన్కోలోని వివిధ ప్రాజెక్టుల జట్లు పాల్గొనగా భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ జట్టు ఫుట్‌బాల్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చి ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నది. ఈ సందర్భంగా క్రీడాకారులను బీటీపీఎస్ సీఈ బిచ్చన్న తన కార్యాలయంలో అభినందించారు. కార్యక్రమంలో డీఈ సత్యనారాయణ మూర్తి, స్పోర్ట్స్ సెక్రటరీ కల్లి నరసింహారావు, రమేష్, రవితేజా, నాగేశ్వరరావు, మురళి, విజయ్‌రాం, సురేష్, వెంకటేశ్వర్లు, గని, సంపత్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, రవికుమార్ పాల్గొన్నారు.

నర్సరీలను పకడ్బందీగా నిర్వహించాలి : డీఆర్‌డీవో

చండ్రుగొండ, నవంబర్ 12: ఉపాధి హామీ పథకంలో చేపట్టిన నర్సరీల్లో మొక్కల పెంపకం పకడ్బందీగా నిర్వహించాలని డీఆర్‌డీవో విద్యాలత అన్నారు. మంగళవారం మద్దుకూరు గ్రామంలో నర్సరీలో మొక్కల పెంపకాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. బ్యాగుల్లో మట్టి నింపే పనులు పరిశీలించి, ఉపాధి హామీ పథకం సిబ్బంది, కూలీలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నర్సరీల్లో మొక్కలు ఆరోగ్యంగా పెరగాలంటే ప్రతిరోజూ నీరు పెట్టాలని, కలుపు నివారణ పనులు సత్వరం చేపట్టాలన్నారు. విధుల్లో అలసత్వం వహిస్తే సిబ్బందిపై చర్యలుంటాయని హెచ్చరించారు. ఆమె వెంట ఎంపీడీవో అశోక్, ఏపీవో శ్రీనివాస్, ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

పినపాక, నవంబర్ 12: మండలంలోని భూపాలపట్నం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. మణుగూరు ఏడీఏ తాతారావు, తహసీల్దార్ నరేష్, ఎంపీవో వెంకటేశ్వరరావు, ఐకేపీ ఏపీయం జ్యోతి, నిర్వాహకులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్

టేకులపల్లి, నవంబర్ 12: మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బాలుర ఆశ్రమ పాఠశాలలో స్థానిక సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఆధ్వర్యంలో మంగళవారం వైద్యశిబిరం నిర్వహించారు. సీజనల్ వ్యాధులపై పీహెచ్‌సీ డాక్టర్ దినేష్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎంలు రవీందర్, అమర్ సింగ్, వైద్య సిబ్బంది దేవ, నాగుబండి వెంకటేశ్వర్లు, రేష్మ, ఏఎన్ఎంలు రమాకుమారి, సులోచన, వెంకటరమణ, సనీత పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు సహాయం

టేకులపల్లి, నవంబర్ 12: మండలంలోని తొమ్మిదోమైలు తండాకు చెందిన అజ్మీర గణేష్, భాస్య ఇండ్లు ప్రమాదవశాత్తు కాలిపోయాయి. విషయం తెలుసుకున్న కోరం సురేందర్ ఆ రెండు కుటుంబాలకు పదిహేను వేల రూపాయల నిత్యావసర సరుకులు, వంట పాత్రలు అందజేశారు. బానోత్ భద్రు నాయక్, ఈది గణేష్, బోడ మంగీలాల్, రామారావు, సర్దార్, రవి పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

సింగరేణిలో శిలాఫలకం లొల్లి

- హెడ్డాఫీస్‌లో ఎస్సీ, ఎస్టీ లైజన్ సెల్ ప్రారంభం
- పాల్గొన్న రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య

కమిషన్ సమక్షంలో మహిళా జీఎం నిల్పొని ఉన్న దృశ్యం

కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 12 : సింగరేణి సంస్థ వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు సింగరేణి ప్రధాన కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ లైజన్ సెల్‌ను ప్రారంభించేందుకు మంగళవారం కొత్తగూడెంకు విచ్చేసిన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఎదుట ఎస్సీ, ఎస్టీ ఉద్యోగసంఘాల అంతర్గత పోరు బహిర్గతమైంది. శిలాఫలకంలో ఒక వర్గానికి చెందిన వారి పేర్లు మాత్రమే రాశారని, మరో వర్గానికి చెందిన ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘం నాయకుల పేర్లు రాలేదని లొల్లి చేశారు. ఈ విషయం తెలుసుకున్న డైరెక్టర్(పా) వెంకటేశ్వర్‌రెడ్డి, జీఎం ఐఆర్‌అండ్ పీఎం పర్సనల్ కవితా నాయుడు చైర్మన్ వెంకటయ్య ఎదుట చర్చలు జరిపి శాంతింపజేశారు. సింగరేణిలో ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ 1630/1982, సింగరేణి కాలరీస్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ 140/2018 అనే రెండు సంఘాలు కొనసాగుతున్నాయి. ఈ రెండు సంఘాల్లో ఒకే సంఘానికి చెందిన నాయకుల పేర్లు శిలాఫలకంలో ఏర్పాటు చేయడంతో మరోసంఘాన్ని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎదుట శాంతింపజేసి ప్రస్తుతం ఉన్న శిలాఫలకాన్ని మార్చి రెండు సంఘాల నాయకుల పేర్లను ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో వారు శాంతించారు.

లైజన్ సెల్ ప్రారంభం

సింగరేణి హెడ్డాఫీస్‌లో ఏర్పాటు చేసిన ఎస్సీ, ఎస్టీ లైజన్ సెల్‌ను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య మంగళవారం ప్రారంభించి ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. సింగరేణి సంస్థలో పనిచేస్తున్న దళితులందరికీ అండగా ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఉంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో డైరెక్టర్(పీపీ, పా) వెంకటేశ్వర్‌రెడ్డి, జీఎం ఐఆర్‌అండ్ పీఎం కవితా నాయుడు, ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా జీఎంకు అవమానం

సింగరేణి మహిళా జీఎం ఐఆర్ అండ్ పీఎంకు అవమానం జరిగిందని మహిళా ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. లైజన్ సెల్ ప్రారంభం సమయంలో కమిషన్ చైర్మన్‌తోపాటు పురుషులందరూ కూర్చోగా మహిళా జీఎం నిలబడి ఉండటం బాధాకరమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు.

మితిమీరిన రాజకీయ జోక్యం

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక సింగరేణి సంస్థలో మితిమీరిన రాజకీయ జోక్యం పెరిగింది. దీంతో అధికారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్యకు స్వాగతం పలికేందుకు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘాల నాయకులు ఏకంగా ఎన్నడూ లేనివిధంగా హెడ్డాఫీస్‌లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం చర్చనీయాంశమైంది.

కమిషన్ చైర్మన్‌కు ఘనస్వాగతం

కొత్తగూడెం టౌన్, నవంబర్ 12 : రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కమిటీ సభ్యులు జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా ఐడీవోసీలో వారికి కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్, ఇతర అధికారులు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు.

మేమూ తెలంగాణ వారమే.. సర్వే నిర్వహించండి

జగదీష్‌కాలనీ 19వ వార్డు ప్రజల విన్నపం

జగదీష్‌కాలనీలో 19వ వార్డు ప్రజలకు ధైర్యం చెబుతున్న బీఆర్ఎస్ కన్వీనర్ సునీల్, నాయకులు

భద్రాచలం, నవంబర్ 12: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుటుంబ సర్వే భద్రాచలం పట్టణంలో జగదీష్‌కాలనీలో 19వ వార్డు ప్రజలకు జరగడంలేదు. తెలంగాణలో ఉండి అన్ని సంక్షేమ పథకాలు పొందుతున్నప్పటికీ ఆంధ్రా వారిగా వారిని చిత్రీకరిస్తూ అధికారులు అవగాహన రాహిత్యంతో కులగణన సర్వే చేయడంలేదు. 40 సంవత్సరాలుగా ఆ ప్రాంతంలో ఉన్నప్పటికీ రాష్ట్ర విభజన తర్వాత అన్ని పథఖాలు, అన్నిరకాల కార్డులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలవుతున్నప్పటికీ తెలంగాణ వాళ్లు కాదని.. సర్వే చేయకపోవడంపై ప్రజలు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. అయితే జగదీష్ కాలనీలో 19వ వార్డులో దేవస్థానం భూములు ఉండగా మీరంతా ఆంధ్రావారే అంటూ అధికారులు సర్వే చేయకుండా వెళ్లిపోయారు.

వారు తెలంగాణ వారే.. కులగణన సర్వే చేయండి

బీఆర్ఎస్ కన్వీనర్ ఆకోజు సునీల్ డిమాండ్

పట్టణంలోని జగదీష్‌కాలనీలో 19వ వార్డు ప్రజలు తెలంగాణలోని వారేనని కులగణన సర్వే చేయాలని బీఆర్ఎస్ కన్వీనర్ ఆకోజు సునీల్‌కుమార్ అధికారులను కోరారు. సర్వే పేరుతో ఇలా తెలంగాణ వారిని ఆంధ్రా వారిగా చిత్రీకరిస్తూ అనాలోచిత నిర్ణయాలతో ప్రజలను అయోమయానికి గురిచేస్తుందని మండిపడ్డారు. సర్వే చేసేంతవరకు బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని, వార్డు ప్రజలు ఎలాంటి భయాందోళనలు చెందవద్దని మీకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. న్యాయం జరిగేంతవరకు ప్రజలపక్షాన ఆందోళనకు సైతం సిద్ధమవుతామని వార్డు ప్రజలకు భరోసా ఇచ్చారు. జగదీష్‌కాలనీలో వార్డు ప్రజలకు మద్దతు పలికిన వారిలో బీఆర్ఎస్ నాయకులు రాజుదేవర నాగరాజు, గుంజా ఏడుకొండలు, బత్తుల నర్సింహులు, మండల నాయకులు అయినాల రామకృష్ణ, కాలనీవాసులు ఉన్నారు.

ఎస్సీ, ఎస్టీ కేసుల పరిష్కారానికి సత్వర చర్యలు

– రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య

భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 12 (నమస్తే తెలంగాణ) : ఎస్సీ, ఎస్టీ కేసుల పరిష్కారంలో అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని, నెలరోజుల్లో పరిష్కరించి వాటి నివేదికను అందజేయాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. ఐడీవోసీలో భూ సమస్యలు, అట్రాసిటీ సమస్యలపై రెవెన్యూ, పోలీస్, సాంఘిక సంక్షేమ, ఇతర అధికారులతో రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజు, ఐటీడీఏ పీవో రాహుల్, అటవీ అధికారి కృష్ణగౌడ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్‌తో కలిసి సమీక్షించారు. జిల్లా పరిధిలో నమోదైన అట్రాసిటీ కేసులు, వాటి పురోగతి వివరాలను డీఎస్పీలు రెహమాన్, సతీష్, కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యులు, ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన పలు భూ సమస్యల అట్రాసిటీ కేసుల గురించి వివరాలను కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కేసుల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ విద్యాచందన, ఎస్సీ, ఎస్టీ కమిటీ సభ్యులు రాంబాబునాయక్, నారాయణ, ప్రవీణ్ అధికారులు పాల్గొన్నారు.

కలెక్టర్‌పై దాడిని ఖండించిన రెవెన్యూ ఉద్యోగులు

నిరసన తెలుపుతున్న రెవెన్యూ ఉద్యోగులు

అశ్వాపురం, నవంబర్ 12: వికారాబాద్ జిల్లా కలెక్టర్, రెవెన్యూ సిబ్బందిపై సోమవారం జరిగిన దాడిని అశ్వాపురం రెవెన్యూ సిబ్బంది మంగళవారం ఖండించారు. తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ స్వర్ణ మాట్లాడుతూ.. రెవెన్యూ ఉద్యోగులపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐలు కాంతయ్య, లావణ్య, యూడీసీలు రాజేశ్వరరావు, నర్సింహారావు, రెవెన్యూ సిబ్బంది వెంగళరావు, సర్వేష్, మురళి, మల్లేష్, రాజేష్, రవి, ముత్యం, కన్నమ్మ, సతీష్, సత్యనారాయణ, రమేష్ పాల్గొన్నారు.

పీఎస్‌కే2 నిరసన వ్యక్తం చేస్తున్న పినపాక తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది

పినపాక, నవంబర్12: వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై లగచర్ల గ్రామస్తులు దాడిచేయడం బాధాకరమని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని పినపాక తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది తెలిపారు. దాడికి నిరసనగా మంగళవారం ఉద్యోగులంతా నల్లబ్యాడ్జీలు ధరించి విధుల్లో పాల్గొన్నారు. ఈ నిరసనలో తహసీల్దార్ అద్దంకి నరేష్, డిప్యూటీ తహసీల్దార్ సమ్మయ్య, ఆర్ఐలు రమేష్, సీనియర్ అసిస్టెంట్ రమేష్, సర్వేయర్ నరేష్, సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

కేఓసీని సందర్శించిన కోల్ కంట్రోల్ అధికారులు

కేవోసీ అధికారులతో కోల్ కంట్రోల్ అధికారులు

టేకులపల్లి, నవంబర్ 12: మండలంలోని కోయగూడెం ఉపరితల గనిలో కోల్ కంట్రోల్ అధికారులు డి.వి.సుబ్రహ్మణ్యం, కొత్తగూడెం రీజియన్ సతీష్ బాబ్జీయే, కింగ్షుక్ ముఖర్జీ పర్యటించారు. ఈ సందర్భంగా వారు కేవోసీలో మూతపడిన గని కార్యకలాపాల పురోగతిని తనిఖీ చేసి సిబ్బందికి సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో డీజీఎం ఫారెస్ట్ అధికారి ఆదినారాయణ, ప్రాజెక్టు అధికారి గోవిందరావు, మేనేజర్ సౌరబ్ సుమన్, ఎన్విరాన్‌మెంట్ అధికారి ధనుంజయరెడ్డి, ఏరియా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

రేపటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 12 : గ్రంథాలయ వారోత్సవాలను ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు జిల్లా కేంద్ర గ్రంథాలయం ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు కార్యదర్శి వి.అర్జున్ తెలిపారు. కొత్తగూడెంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 14న చిన్నారులకు సాంస్కృతిక కార్యక్రమాలు, 15న పద్యాల పోటీ, 16న వక్తృత్వ పోటీలు, 17న పుస్తక ప్రదర్శన, 18న వ్యాసరచన, 19న మహిళా దినోత్సవ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. 20న ముగింపు సందర్భంగా బహుమతులు ఉంటాయని, మరింత సమాచారం కోసం 9346382604, 9642600978 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

ఎంపీడీవోల సంఘం జిల్లా అధ్యక్షుడిగా జమలారెడ్డి

ఎంపీడీవో జమలారెడ్డిని సన్మానిస్తున్న ఉద్యోగులు

బూర్గంపహాడ్, నవంబర్ 12: బూర్గంపహాడ్ ఎంపీడీవో జమలారెడ్డి ఎంపీడీవోల సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది ఎంపీడీవో జమలారెడ్డికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు. కార్యక్రమంలో ఎంపీవో సునీల్‌శర్మ, సూపరింటెండెంట్ రవీందర్, యూడీసీ రఘు, ఈజీఎస్ ఏపీవో విజయలక్ష్మి, ఐకేపీ ఏపీవో నాగార్జున, టైపిస్ట్, కంప్యూటర్ ఆపరేటర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మండలంలోని అన్ని పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎంపీడీవోకు సన్మానం

ఇల్లెందు రూరల్, నవంబర్ 12: తెలంగాణ పంచాయతీరాజ్ సర్వీసెస్ అసోసియేషన్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎంపీడీవో ధన్‌సింగ్‌కు కార్యాలయ ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో సిబ్బంది శాలువా కప్పి సత్కరించారు. పంచాయతీరాజ్ ఏఈ రాజు,సీనియర్ అసిస్టెంట్ జానీ పాషా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

18 నుంచి జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన

మాట్లాడుతున్న డీఈవో వెంకటేశ్వరాచారి

అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 12: అన్నపురెడ్డిపల్లి సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాలలో ఈ నెల 18 నుంచి 20వ తేదీ వరకు జిల్లా స్థాయి వైజ్ఞానిక (సైన్స్ ఫెయిర్) నిర్వహిస్తున్నట్లు డీఈవో వెంకటేశ్వరాచారి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గురుకుల కళాశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులను భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఎస్సీఈఆర్టీ ఆధ్వర్యంలో రాష్ట్రీయ బాల్ వైజ్ఞానిక్ ప్రదర్శన పేరుతో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌ను విజయవంతం చేయాలని కోరారు. వివరాల కోసం సెల్ నెం 9247296012, 9849229350 లను సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో డీఎస్వో చలపతి రాజు, ఎంఈవో ఆనంద్‌కుమార్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఏకాదశి పూజలు

అశ్వారావుపేట, నవంబర్ 12: పట్టణంలోని నందమూరి నగర్ కాలనీలో ఉన్న వీరాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం ఏకాదశిని పురస్కరించుకొని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం పళ్ళ రసాలు, సుగంధ ద్రవ్వాలు, పంచామృతాలతో స్వామి వారికి అభిషేకాలు నిర్వహించారు. చామంతి పూలతో సహస్రనామార్చన, అనంతరం కార్తీక వన సమారాధన ఏర్పాటు చేశారు. బోగవల్లి సత్యనారాయణ, వెంకట మహాలక్ష్మీ దంపతులు స్వామి వారికి నైవేద్యాలు సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

అయ్యప్ప భక్తుల వనసమారాధన

వనసమారాధనలో పాల్గొన్న అయ్యప్ప భక్తులు

అశ్వారావుపేట టౌన్, నవంబర్ 12: పట్టణ అయ్యప్ప స్వామి మాలదారుల వనసమారాధన వేడుకలు మంగళవారం పెద్దచెరువు కట్టపై కొలువుదీరిన భక్తాంజనేయస్వామి సన్నిధిలో ఘనంగా నిర్వహించారు. గురుస్వామి లింగిశెట్టి దుర్గారావు ఆధ్వర్యంలో ముందుగా భక్తాంజనేయస్వామికి అభిషేకాలు, అలంకరణలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప భక్తులకు భిక్ష ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

చంద్రుగొండ తహసీల్దార్ సంధ్యారాణికి వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు, రైతు సంఘం నాయకులు

చంద్రుగొండ, నవంబర్ 12: చంద్రుగొండ మార్కెట్ గోదాముల సముదాయంలో పత్తి కొనుగోలు కేందాన్ని ఏర్పాటు చేయాలని టీడీపీ మండల అధ్యక్షుడు వారాది సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కమిటీ ఆధ్వర్యంలో రైతాంగ సమస్యలపై తహసీల్దార్ సంధ్యారాణికి వినతిపత్రం అందజేశారు. నాయకులు చాపలమడుగు వెంకటేశ్వర్లు, వేణు, శోభన్, బాలు,ప్రసాద్, వెంకటేశ్వర్లు, చిన్న భద్రు తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంక్షేమానికి తోడ్పడాలి

అశ్వారావుపేట, నవంబర్ 12: జాతి పురోగతి, సంక్షేమానికి మున్నూరు కాపులంతా తోడ్పాటునివ్వాలని సంఘం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ యూఎస్ ప్రకాశ్‌రావు అన్నారు. హక్కుల సాధనకు అందరూ కలిసి పోరాడాలని స్పష్టం చేశారు. స్థానిక ప్రైవేట్ భవనంలో మంగళవారం జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్తీక మాసం పురస్కరించుకుని ఈ నెల 24న వన సమారాధన నిర్వహించాలని సంఘం నేతలతో చర్చించి నిర్ణయించారు. సమావేశంలో తాడేపల్లి రవి, మద్దాల నాగేశ్వరరావు, బండారు శ్రీనివాసరావు, రామారావు, పసుపులేటి రామస్వామి నాయుడు పాల్గొన్నారు.

హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వం : టీపీటీఎఫ్

మాట్లాడుతున్న నాగిరెడి

పాల్వంచ, నవంబర్ 12 : ప్రభుత్వంలో భాగమైన ఉపాధ్యాయుల ఆర్థిక హక్కులను, న్యాయమైన ఆర్థిక రాబడిపై ఆంక్షలు విధించడం సరికాదని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు తిరుపతి అన్నారు. పాల్వంచ పట్టణంలోని కేటీపీఎస్ ఏ కాలనీలో ఉన్న ఓసీ ఎంప్లాయీస్ అసోసియేషన్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు బి.రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నూతన పీఆర్సీ అమలు చేయాలని, నాలుగు పెండింగ్ డీఏలు మంజూరు, సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరణ చేయాలని కోరారు. అనంతరం జిల్లా అధ్యక్షుడిగా హరిలాల్, ప్రధాన కార్యదర్శిగా బి.రాజు, ఉపాధ్యక్షులుగా రాంబాబు, సరళ, సత్తిబాబు, గంగరాజు, సరియా, మహేష్, కార్యదర్శులుగా హనుమంతు, ప్రసాదరావు, ముత్తమ్మ, మాదవరెడ్డి, రాంచంద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

భూములను లాక్కుంటే ఊరుకోం : ఎల్‌హెచ్